TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 9 | శుక్రవారం 1 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# అతి త్వరలో కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం..

- అది వారిని తీవ్రంగా భయపెడుతుంది
- దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు'
- అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్..



వార్త 2లో

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. నౌకా దిగ్బంధనాన్ని ఉపసంహరించుకునేది లేదని ట్రంప్ తేల్చి చెప్పడంతో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో అమెరికాను ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ హెచ్చరించారు. 'అతి త్వరలోనే శత్రువులపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెడుతుంది. అది వారి పక్కనే ఉంది. దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని ఇరానీ పేర్కొన్నారు. అయితే ఆ సరికొత్త ఆయుధం ఏంటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు.

వార్త 2లో



## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు

ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

2



## ఉస్మానియాలో అరుదైన సర్జరీ.. వైద్య బృందానికి మంత్రి దామోదర్ ప్రశంసలు..

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉస్మానియా వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాలుడికి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు.

2



2

## పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలి: డీజీపీ శివధర్ రెడ్డి

32 ఏళ్ల పోలీస్ జీవితంలో ఎన్నో సమస్యలు, ఆనందం, అనుభవాలు, జ్ఞాపకాలతో ప్రయాణం చేశానని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు.



## పుతిన్ ఆఫర్‌ను తిరస్కరించిన ట్రంప్..

### 90 నిమిషాలు మాట్లాడుకున్న నేతలు..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన అంశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఈ ఇరువురూ దాదాపు 90 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ వెల్లడించారు. ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్చలకు దిగితే అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్‌ను పుతిన్ హెచ్చరించారని ఉషాకోవ్ పేర్కొన్నారు. అలాగే ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు నిర్ణయాన్ని పుతిన్ స్వాగతించారన్నారు.

## పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త: సీతక్క



పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

వార్త 2లో

## కవిత పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ ఆమోదముద్ర




టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. టీఆర్ఎస్ పేరును కల్వకుంట్ల కవితకు అధికారికంగా ప్రకటిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో టీఆర్ఎస్ పార్టీ పేరును కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఎన్నికల సంఘం ఆమోదించింది.

వార్త 2లో



2

## ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉంది: రాంచందర్ రావు

## వి.హనుమంతరావుకి కీలక పదవి ఇచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. బిసి సంక్షేమ శాఖకు మంత్రి హోదాలో విహెచ్‌నె సలహాదారుగా నియమిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డిజిపిగా ఈ రోజు పదవీ విరమణ చేయనున్న బత్తుల శివధర్ రెడ్డిని ప్రభుత్వం భద్రతా సలహాదారుగా నిమయమించింది.



## అమెరికాలో విషాదం.. గుండెపోటుతో తెలుగు టెకీ మృతి

అమెరికాలో విషాదం చోటు చేసుకుంది. ఫ్లోరిడాలో పని చేస్తున్న సురేష్ కుమార్ (41) అనే తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. ఛాతీనొప్పితో బాధపడుతున్న సురేష్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు కారణంగానే సురేష్ మరణించినట్లు తెలుస్తోంది. సురేష్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు. వీరిలో ఏడేళ్ల అబ్బాయికి ప్రత్యేక వైద్య సేవలు అవసరం. మృతదేహాన్ని ఇండియాకు తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అతడి మిత్రులు, సన్నిహితులు ఆన్‌లైన్‌లో ఫండ్ రైజింగ్ చేపట్టారు.

# అతి త్వరలో కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం..

అది వారిని తీవ్రంగా భయపెడుతుంది దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు'

అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్..

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి




అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్ శాంతి ప్రతిపాదనను తిరస్కరించడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. నౌకా దిగ్బంధనాన్ని ఉపసంహరించుకునేది లేదని ట్రంప్ తేల్చి చెప్పడంతో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో అమెరికాను ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ హెచ్చరించారు. 'అతి త్వరలోనే శత్రువులపై కొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తాం. అది వారిని తీవ్రంగా భయపెడుతుంది. అది వారి పక్కనే ఉంది. దాంతో వారికి గుండెపోటు కూడా రావొచ్చు' అని ఇరానీ పేర్కొన్నారు. అయితే ఆ సరికొత్త ఆయుధం ఏంటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు. అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై తమ దళాలు ఏడు క్షిపణులతో విరుచుకుపడ్డాయని, దీంతో అది కొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిర్వహించలేకపోయిందని తెలిపారు. నౌకా దిగ్బంధనాన్ని కొనసాగించి, ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచి శాంతి చర్చలకు తీసుకురావాలనే అమెరికా ప్రణాళిక ఫలించదని ఇరానీ అభిప్రాయపడ్డారు. అమెరికా దిగ్బంధనం కొనసాగుతున్నప్పటికీ కొన్ని నౌకలు తమ పోర్టుల నుంచి వెళుతున్నాయని, మరికొన్ని గమ్య స్థానాలకు కూడా సురక్షితంగా చేరుకుంటున్నాయని పేర్కొన్నారు.

## పుతిన్ ఆఫర్‌ను తిరస్కరించిన ట్రంప్..

### 90 నిమిషాలు మాట్లాడుకున్న నేతలు..



హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన అంశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఈ ఇరువురూ దాదాపు 90 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ గురించి రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ సహాయకుడు యూరీ ఉషాకోవ్ వెల్లడించారు. ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలకు దిగితే అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్‌ను పుతిన్ హెచ్చరించారని ఉషాకోవ్ పేర్కొన్నారు. అలాగే ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు నిర్ణయాన్ని పుతిన్ స్వాగతించారన్నారు. ఇరాన్‌తో ఉద్రిక్తతలను ముగించేందుకు అవసరమయ్యే దౌత్య ప్రయత్నాలకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్‌నకు పుతిన్ చెప్పారని తెలిపారు. అలాగే ఉక్రెయిన్ యుద్ధం గురించి కూడా ఇరు దేశాల నేతలు మాట్లాడుకున్నట్టు పేర్కొన్నారు. కాగా, ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వల గురించి పుతిన్ తనతో మాట్లాడినట్టు ట్రంప్ వెల్లడించారు . ఇరాన్ వద్ద ఉన్న అణు నిల్వల విషయంలో సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే వాటిని రష్యాకు తరలిస్తామని తనతో పుతిన్ చెప్పారని ట్రంప్ తెలిపారు. అయితే, 'మీరు నాకు సహాయం చేసే ముందు, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంపై దృష్టి పెట్టండి' అని తాను బదులిచ్చినట్టు ట్రంప్ పేర్కొన్నారు. అలాగే ఉక్రెయిన్‌తో కొద్ది రోజుల పాటు కాల్పుల విరమణను పుతిన్ సూచించారని, దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడవచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

## 14 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసు.. కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసుకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా అబార్షన్ చేసుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. 14 ఏళ్ల బాలికకు సంబంధించి 30 వారాల గర్భవిచ్ఛిత్తికి ఇటీవల సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంపై ఎయిమ్స్ వైద్యులు సుప్రీంకోర్టులో 'క్యూరేటివ్ పిటిషన్' దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. గర్భం దాల్చిన ఈ దశలో(30 వారాలు) గర్భవిచ్ఛిత్తి చేస్తే.. భవిష్యత్తులో బాలిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కోర్టు స్పందిస్తూ.. వైద్యుల సూచనల నేపథ్యంలో.. తుది నిర్ణయాన్ని బాధితురా లు, ఆమె తల్లిదండ్రులకే వదిలేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. అత్యాచార బాధితులు గర్భం దాల్చినప్పుడు.. ఏ సమయంలోనైనా దానిని తొలగించుకునేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రానికి సూచించింది.

## పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త: మంత్రి సీతక్క

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో పిల్లల తల్లులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, జన సమూహ ప్రాంతాల్లో, బస్సు టెర్మినల్, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక, శిశు, సంక్షేమ శాఖ అధికారులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో అరుదైన సర్జరీ.. వైద్య బృందానికి మంత్రి దామోదర్ ప్రశంసలు..

హైదరాబాద్,

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అరుదైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. గ్లైకోజెన్ స్టోరేజ్ సమస్యతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఉస్మానియా వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. 10 కిలోల బరువున్న బాలుడికి లివర్ మార్పిడి చేశారు. తండ్రి లివర్ నుంచి కొంత భాగాన్ని సేకరించి చిన్నారికి అమర్చారు. 14 గంటల పాటు క్లిష్ట శస్త్రచికిత్స కొనసాగింది. ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తిగా ఉచితంగా డాక్టర్లు చికిత్స అందజేశారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగంలో ఇలాంటి శస్త్రచికిత్సలు అత్యంత అరుదని డాక్టర్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా వైద్యుల బృందాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.



## కవిత పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ ఆమోదముద్ర

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. టీఆర్ఎస్ పేరును కల్వకుంట్ల కవితకు అధికారికంగా ప్రకటిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో టీఆర్ఎస్ పార్టీ పేరును కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఎన్నికల సంఘం ఆమోదించింది. ఈ మేరకు ఈరోజు(గురువారం) బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లిన ఎన్నికల అధికారులు.. పార్టీకి అనుమతి ఇస్తూ లేఖను అందజేశారు. తన కొత్త పార్టీ పేరు టీఆర్ఎస్ అంటూ కవిత ప్రకటించడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. టీఆర్ఎస్ పేరును కవిత పార్టీకి ఇవ్వొద్దంటూ కొంతమంది బీఆర్ఎస్ నేతలు ఈసీకి లేఖలు రాశారు. అయినప్పటికీ కవిత పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన'గా ఎన్నికల సంఘం అధికారికంగా గుర్తించింది.

## పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలి: డీజీపీ శివధర్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

32 ఏళ్ల పోలీస్ జీవితంలో ఎన్నో సమస్యలు, ఆనందం, అనుభవాలు, జ్ఞాపకాలతో ప్రయాణం చేశానని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు.'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు. మంచి ఛాలెంజింగ్ అధికారి రాబోతున్నారు.. రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌కు అభినందనలు' అని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉంది: రాంచందర్ రావు



హైదరాబాద్:

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కన్నీరు పెడుతున్నారని అన్నారు. యాదాద్రి జిల్లాలో హన్మాపూర్ లో టిబిజెపి చీఫ్ రాంచందర్ రావు ధాన్యం సేకరణ కేంద్రం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వ వైఖరి రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని, మిల్లర్లు, దళారులు కుమ్మక్కయ్యారని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వల్ల సమస్యలు ఎదురౌతున్నాయని మండిపడ్డారు. రైతులతో రాజకీయమా? అని ప్రశ్నించారు. మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని, ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని రాంచందర్ రావు కోరారు.

## కాంగ్రెస్ దౌర్జన్యాలను తెలంగాణ ప్రజలు గమనించారు: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాజకీయ నాయకుల పేర్లు ఇరికించాలని చూస్తున్నారని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి అక్రమ ఆదేశాలను పోలీస్ అధికారులు పాటించవద్దు అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ఎస్ఐబి చీఫ్ టి.ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులో ఊరట కలిగించందని, కోట్లు ఖర్చు పెట్టి బెయిల్ అడ్డుకోవాలని చూసినా..ప్రభాకర్ రావుకు ఉపశమనం లభించిందని, ఓ కరుడుగట్టిన నేరస్తుడిలాగా 18 రోజులు ఆయన్ని టార్చర్ చేశారని విమర్శించారు. పోలీస్ స్టేషన్ లో నేల మీద పడుకోబెట్టి వేధించారని మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పేర్లు ఛార్జిషీటులో పెట్టాలని కుట్ర జరుగుతోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సంధ్యా శ్రీధర్ రావు అనే వ్యక్తి మీద 26 క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఢిల్లీ ఎయిర్ పోర్టులో అతడిని నిర్బంధించారని ధ్వజమెత్తారు. ఎక్కడ భూమి కనబడితే అక్కడ సంధ్యా శ్రీధర్ రావు వాలిపోతాడని, అతడితో బలవంతంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పేరు చెప్పించారని అన్నారు. ఈ కేసులో సీనియర్ జర్నలిస్టును కూడా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ వస్తుందని, అక్రమ కేసు బనాయించి 45 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు పేరు చెప్పాలని ఆయనను పోలీసులు బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ దౌర్జన్యాలను తెలంగాణ ప్రజలు గమనించారని అన్నారు. తెలంగాణ ప్రదాత కెసిఆర్ ను ఆయన స్వగృహంలో విచారించకుండా..నందినగర్ ఇంటి గోడలకు నోటీసులు అంటించారని మండిపడ్డారు. తెలంగాణ కోసం నిద్రాహారాలు మాని, ఎందరో మేధావులతో చర్చలు జరిపిన ఇంట్లో కెసిఆర్ ను పోలీసులు విచారించారని చెప్పారు. కెటిఆర్, హరీష్ రావులను కూడా అదే పద్ధతిలో విచారణ చేశారని, ట్యాపింగ్ అనేది పోలీసు శాఖలో ఒక చిన్న డిపార్టుమెంట్ చేసే వ్యవహారమని పేర్కొన్నారు.

## నల్గొండలో.. కారు బీభత్సం



హైదరాబాద్:

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో అద్దంకి– నార్కట్ పల్లి రహదారిపై కారు బీభత్సం సృష్టించింది. కారు అదుపు తప్పి పక్కనుంచి వస్తున్న బైక్ పైన ఉన్న వ్యక్తిను, ఎదురుగా ఇద్దరు వ్యక్తులను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా..మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎపి: టెన్త్ ఫలితాల్లో బాలికలదే హవా

అమరావతి:

ఎపిలో పదోతరగతి ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి లోకేష్ పదోతరగతి ఫలితాలు విడుదల చేశారు. పదోతరగతి ఫలితాల్లో 85.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90, బాలురు ఉత్తీర్ణత 82.68. ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 శాతం ఉత్తీర్ణత, గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2,161 పాఠశాలల్లో వంద శాతం, 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం, చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతం, రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఈ సారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత సాధించారు.




సామాజిక న్యాయానికి దక్కిన గౌరవం బీసీల గొంతుక, నిరుపేదల నేస్తం శ్రీ వి. హనుమంతరావు గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన శుభ సందర్భంగా అభినందనలు.

## ఓపికగా... భరోసాగా...

సీనియర్ నేత, కాంగ్రెస్ పార్టీలో బిసి అగ్ర నాయకుడు వి. హనుమంతరావుకు ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ సలహాదారులు పదవి లభించింది! సీనియర్ నేతగా అయన ఓపికకు,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉండి నేనున్నా అంటూ ఇచ్చిన భరోసాకు నజరానా అని చెప్పుకోవచ్చు!

వి. హనుమంతరావు ఆషామాషి నేత కాదు. ఎన్టీఆర్ హయాంలోనే పిసిసి నేతగా కాంగ్రెస్ ప్రచార రథంపై పోటా పోటీగా ప్రచారం నిర్వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఉర్రూతలూగించిన మాస్ నాయకుడు! ఆయన మాట తీరు ప్రేమతో నిండి ఉంటుంది! విలక్షణంగా ఉంటుంది! ముఖ్యంగా పేదల పక్షపాతి! ఎవరు వెళ్లినా "ఏందిరా భయ్" అంటూ ఆప్యాయంగా పిలవడం, సంబంధిత అధికారులకు ఫోన్ కలిపి విషయం చెప్పి సమస్య పరిష్కారం చూపించడం ఆయన స్టయిల్! ఆయనతో కాకుంటే "ఇది నాతో కాదురా భయ్" అని ఖుల్లం ఖుల్లా గా చెప్పేస్తారు!

హనుమంతరావుకు రాష్ట్ర మంత్రిగా సేవలు అందించాలనే కోరిక! కానీ, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లాంటి నేతలు ఆయన డామినేషన్ తట్టుకోలేక ఎంపిగా పంపించే వారు! ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ సోనియా గాంధీలను నేరుగా కలిసేంత చనువు ఉందని, సీనియర్ నేతగా ఆయన్ని పార్టీలో గౌరవిస్తారని ఆయనే స్వయంగా చెప్పి సంతోషం వ్యక్తం చేశారు ఒకసారి! ఆయన అల్ప సంతోషి! పెద్ద పెద్ద పదవులు ఆశించింది లేదు! అవి వెతుక్కుంటూ వచ్చాయని చెప్పారు. ఎప్పుడూ ప్రజల్లో ఉండటం, వార్తల్లో ఉండటం ఆయనకు ఇష్టం!

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు సెబ్బాష్ రెడ్డీ, నీ వల్లే తెలంగాణ లో అధికారంలోకి వచ్చాం అని మొదట గొంతు విప్పి అభినందించిన తొలి అగ్ర నేత కూడా హనుమంతరావు అనే చెప్పాలి! మొన్న గాక నిన్న వచ్చిన చాలా మంది సీనియర్లు మొఖాలు మాడ్చుకున్నా హనుమంతరావు మాత్రం ఎప్పటికప్పుడు గాంధీ భవన్ లో ప్రెస్ మీట్లు పెట్టి సమర్థించుకుంటూ వచ్చారు! రేవంత్ రెడ్డి సైతం ఎంతో గౌరవిస్తూ హనుమంతరావుకు గుండె లాంటి బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్ది ఏకంగా హనుమంతరావు పేరు పెట్టి కృతజ్ఞత సమర్పించుకున్నారు. అధిష్టానం కూడా హనుమంతరావును బాగా చూసుకోండి అని చెప్పడంతో ఇప్పుడు క్యాబినెట్ ర్యాంక్ తో ప్రభుత్వ సలహాదారులుగా నియమించారు. హనుమంతరావు రేవంత్ రెడ్డికి కొండంత భరోసా! ఆయన మాట గొప్ప అండ అంతే!



నకిరేకల్ నియోజకవర్గం:-

నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్ లో చెరువుగట్టు గ్రామ ఉప సర్పంచ్ ఆమనగంటి జెలెందర్ రెడ్డి కూతురు పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించిన..

చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య గారు,దేవస్థానం మాజీ ఛైర్మెన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి గారు,పిఏసీఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి గారు,వార్డు మెంబర్స్,మాజీ వార్డు మెంబెర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు..

# విద్యతోనే వికాసం..సమాజం బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని ప్రజా ప్రభుత్వం నమ్ముతున్నది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నది**

**కులమతాలకు అతీతంగా 2563 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పుతున్నాం**

**రానున్న రోజుల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యా బోధన**

**- దేవరకొండ సభలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**- శాసన మండలి చేర్మెన్ గుత్తా శుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ,దేవరకొండ:**

మంచి విద్యతోనే వికాసం సాధ్యమని,సమాజం బాగు పడాలంటే విద్య ఒక్కటే మార్గమని ప్రజా ప్రభుత్వం బలంగా నమ్ముతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లి శివారులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి,80 లక్షల వ్యయంతో నిర్మించే ఖ+డీఎ అదనపు మౌలిక సదుపాయాలు కోసం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం శంకుస్థాపన,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి మాట్లాడుతూ..సమాజం బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని, భావించి రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో ప్రతి నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా 2,563 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. కొండమల్లేపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను సంవత్సరంలోపు పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పేమెంట్ లకు ఎలాంటి ఇబ్బంది లేదని, నల్గొండలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఇప్పటివరకు 20 కోట్ల రూపాయలు చెల్లించినట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని,ఈ పాఠశాలకు ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా బస్సులను విద్యార్థుల ఇళ్ల వద్దకు పంపించి బస్సుల ద్వారా వారిని పాఠశాలకు తీసుకువచ్చి తిరిగి ఇళ్ల వద్ద దింపడం జరుగుతుందని అన్నారు. అవసరమైన చోట దశలవారిగా పాఠశాలలను కట్టించడం జరుగుతుందని అన్నారు..నెరేడుగొమ్ములో 132/1ెజ సబ్ స్టేషన్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని మంత్రి ట్రాన్స్కో సీఎం డి తో ఫోన్లో మాట్లాడి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు..నల్గొండ నుండి డిండి వరకు 324 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తున్నామని,దేవరకొండ నియోజకవర్గం లో 74 కోట్ల రూపాయలతో కొన్ని రోడ్లను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు..ఆరోగ్యశ్రీ కింద అవసరమైన వారికి వారం రోజుల్లో ఎల్ఓసి లు ఇప్పించడం జరుగుతున్నదని,దేవరకొండ నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీ కింద పది కోట్ల రూపాయలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు..ఆర్ అండ్ బి శాఖ ద్వారా రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి 13 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలవడం జరిగిందని,ఈ వారంలో అగ్రిమెంట్ పూర్తి చేసుకుని మేలో పనులు చేపట్టనున్నామని తెలిపారు..అలాగే ఉస్మానియా ఆస్పత్రి,హైకోర్టు బిల్డింగులు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు..బ్రాహ్మణ వెల్లేముల ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు సాగునీరు కింద చింతపల్లి,గోపనపల్లి రిజర్వాయర్లు,18 కిలోమీటర్ల లింక్ కెనాల్ పూర్తి చేయాల్సి ఉందని,దీని ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని,డిండి ప్రాజెక్టు పూర్తి అయితే రానున్న రెండేళ్లలో దేవరకొండ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉందని చెప్పారు.. నియోజకవర్గానికి సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి తాను ముందుంటానని,పెల్లిపాకల,అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అన్ని స్థాయిలో ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా ఒకే పాఠశాలలు అందరు చదివే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని అన్నారు..అన్నింటికంటే విద్యాభివృద్ధి గొప్పదని,ఇన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పూర్తయితే యూనివర్సిటీ వాతావరణం ఉంటుందని,2563 మంది పిల్లలు ఒకే దగ్గర చదువుకోవచ్చని,దేవరకొండ,కొండమల్లేపల్లి లను సమానంగా అభివృద్ధి చేసి రెండింటిని విలీనం చేయడమే తన లక్ష్యమని,అందుకే కొత్తగా వచ్చిన ఆసుపత్రులు,ఇతర ప్రభుత్వ సంస్థలను దేవరకొండ కొండమల్లేపల్లి మధ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు..పెండింగ్లో ఉన్న ఎంవిఐ ఆఫీసును మంజూరు చేయాలని,అలాగే 20 పడకల ఆసుపత్రి పూర్తిచేయాలని కోరారు..దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటికి ఇబ్బంది ఉందని డిండి నుండి దేవరకొండకు నీరిచ్చే 90 కోట్ల రూపాయల ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందని,దీన్ని పూర్తి చేసేందుకు సహకరించాలని,అలాగే దేవరకొండ జూనియర్ కళాశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి జైపాల్ రెడ్డి పేరు పెట్టి విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు..ఇదివరకే నియోజకవర్గంలో 5 కేజీ బి వి లు,ఐదు మోడల్ స్కూల్స్ తీసుకురావడం జరిగిందని,కేజీబీలన్నింటికీ కాంపౌండ్ వాల్ తీసుకొచ్చామని,పెల్లి పాకాల రిజర్వాయర్ రీడిజైనింగ్ అంచనాలతో క్యాబినెట్ అనుమతిస్తే నియోజకవర్గంలో సాగునీటికి ఇబ్బంది లేదని,నక్కలగండి ప్రాజెక్టుకు సంబంధించి అటవీ అనుమతులు క్లియర్ చేయించాలని,డిండి ప్రాజెక్టుకు గతంలో ఇచ్చిన జీవో ప్రకారమే పనులు చేపట్టాలని, నియోజకవర్గంలో హ్యాం రోడ్ల ద్వారా 70 కోట్ల రూపాయలతో పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని నేరేడు గోమ్మ లో132/11 కెవి సబ్ స్టేషన్ మంజూరు దశలో ఉన్నందున తక్షణమే మంజూరు చేయించాలని,కొండపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు..జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించడం జరుగుతున్నదని,రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నామని,దేవరకొండ నియోజకవర్గానికి తాగునీటి సమస్యను తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా నీరు అందించే విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడతానని,అదేవిధంగా నేరేడు గోమ్మ 132/11 కెవి సబ్ స్టేషన్ సమస్యను పరిష్కరిస్తామన్నారు..మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని,పేదలకు వీటిని అందించేందుకు పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళుతున్నదని,ఇందులో భాగంగానే నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు చెప్పారు..రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 23,000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిందని,29 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని,18 లక్షల 50 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు..పేద విద్యార్థులకు విద్యతోపాటు,అన్ని ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని,ఎక్కడ విద్య ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు..గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో దేవరకొండకు తాగు,సాగు నీటి సౌకర్యాలకు కృషి చేయడం జరిగిందని,ఎస్ఎల్బీసీ సొరంగం,పెల్లిపాకల రిజర్వాయర్,నక్కలగండి,డిండి ప్రాజక్ట్ 2563 మంది విద్యార్థులు ఒకేదగ్గర చదువుకోవచ్చని,చదువుతోపాటు,వివిధ రకాల కార్యక్రమాలను కూడా ఈ పాఠశాలలో నేర్పించడం జరుగుతుందని,విద్యార్థిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని,ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంత విద్యార్థులకు కొండమల్లేపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.. ఈ డబ్ల్యూ ఐ డి సి ఎస్.ఈ బాల ప్రసాద్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,డీఈవో,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..









**నకిరేకల్ నియోజకవర్గం :-**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు నియోజకవర్గంలోని పలు వివాహ ఒ శుభకార్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మేడి అంజయ్య గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన జనగం సత్యనారాయణ గారి మనుమరాలి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. నార్కెట్పల్లి మండలం



గుమ్మలబాయి గ్రామానికి చెందిన అమనగంటి జలేందర్ గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నార్కెట్పల్లి మండలం ఏనుగులదొరి గ్రామానికి చెందిన బైరోజు సతీష్ గారి వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శాలిగౌరారం మండలం ఊట్కూర్ గ్రామానికి చెందిన వేముల పాపయ్య గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మమత, స్టాలిన్‌లకే మళ్లీ అవకాశం





ప్రతిష్టాత్మకంగా జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం, మొత్తం అయిదు అసెంబ్లీల ఎన్నికల పోలింగ్ ఘట్టం బుధవారంతో ముగిసింది. రెండు చోట్ల ఎన్‌డిఎ, మూడు చోట్ల ప్రత్యర్థి పార్టీ/ కూటములు గెలుపొందే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. దేశప్రజల దృష్టినాకర్శించిన పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఆసక్తికరంగా ప్రస్తుత ముఖ్యమంత్రులు తమ ప్రభుత్వాల్ని నిలబెట్టుకునే సూచనలున్నాయి. ఈ రెండు చోట్ల, కేంద్రంలో పాలకపక్షమైన బిజెపికి గట్టి ప్రత్యర్థులు మమతా బెనర్జీ (టిఎంసి), ఎం.కె. స్టాలిన్ (డిఎంకె) లు ముఖ్యమంత్రులుగా ఉన్న విషయం తెలిసిందే! ఇక బిజెపి నేతృత్వం వహిస్తున్న ఎన్‌డిఎ ప్రస్తుత పాలనలోని అసోం (హిమంత బిశ్వశర్మ), పుదుచ్చేరి (ఎన్.ఆర్. రంగస్వామి) ల్లోనూ పాలకపక్షాలే గెలుపొందనున్నాయి. దేశంలో ఏకైక కమ్యూనిస్టు రాష్ట్రం కేరళ (పినరయ్ విజయ్) లో మాత్రమే పాలక వామపక్ష ఎల్‌డిఎఫ్ ఓడి కాంగ్రెస్ నేతృత్వపు యుడిఎఫ్ గెలుపొందే సంకేతాలున్నాయి. ఇక్కడ బిజెపి ఉనికి నామమాత్రమే! ఇదీ అసెంబ్లీల ఎన్నికల తాజా ముఖచిత్రం! ఒక్క కేరళలో తప్ప మిగతా నాలుగుచోట్ల పాలకపక్షాలే ఎన్నికల్లో గెలిచే సూచనలున్నాయి. అందులో రెండు ఎన్‌డిఎ ప్రభుత్వాలయితే రెండు ప్రత్యర్థి ప్రభుత్వాలు. అంటే, ఎన్నికలు జరిగిన అసెంబ్లీలు అయిదింట రెండు ఎన్‌డిఎకు, మూడు ఇతరులకు దక్కనున్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదమొకవైపు, నియోజకవర్గాల పునర్విభజనను మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టిన రాజ్యాంగ సవరణ పంచాయతీ మరోవైపు రేపిన ఉత్కంఠ మధ్య ఈ ఎన్నికలు జరిగాయి. పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ రికార్డు స్థాయిలో నాలుగోసారి ముఖ్యమంత్రి కానున్నారు. అసోంలో బిజెపి వరుసగా మూడో మారు ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. తన తండ్రి కరుణానిధి సాధించలేని రికార్డు, తమిళనాడులో వరుసగా రెండోసారి డిఎంకెను గెలిపించి ఎం.కె. స్టాలిన్ నెలకొల్పనున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సిఎం ఎన్.ఆర్. రంగస్వామి నేతృత్వంలో మళ్లీ ఎన్‌డిఎ అధికారం కైవసం చేసుకోనుంది. ప్రతిసారీ కొత్త ప్రభుత్వాన్నే ఎన్నుకునే కేరళ సాంప్రదాయానికి భిన్నంగా 2021లో వరుసగా రెండోసారి ప్రభుత్వం ఏర్పరచి రికార్డు సృష్టించిన సిఎం పినరయ్ విజయ్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ ఈసారి గట్టెక్కే పరిస్థితులు లేవు. వాయ్‌నాడ్ లోక్‌సభ స్థానంవల్ల కాంగ్రెస్ నేతలు రాహుల్, ప్రియాంకల ప్రాబల్యం పెరిగిన కేరళలో ఈసారి సమీకరణాలు యుడిఎఫ్‌కు ప్రభుత్వం ఏర్పర్చే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అయిదు చోట్ల 'పీపుల్స్‌పల్స్' జరిపిన సర్వేలో వెల్లడయిన అంశాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి గూడులేని ఆ గోడు పట్టేదెవరికి? మమతకే మళ్లీ పట్టం! ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) అత్యంత వివాదాస్పదమైన రాష్ట్రం పశ్చిమబెంగాల్. ఈసారి ఎన్నికల ప్రచారాలు ఆద్యంతం 'సర్' చుట్టూ అల్లుకున్న పరిస్థితుల్లో ఫలితంపై ఉత్కంఠ, దేశ ప్రజల ఆసక్తి తారస్థాయికి చేరాయి. 'ఈసారి మమత ఓటమి ఖాయమని బిజెపి వర్గాలు బలంగా విశ్వసిస్తున్న చోట, ఫలితం అందుకు భిన్నంగా ఉండే అవకాశాలే మెండుగా ఉన్నాయి. 'సర్'ను వ్యతిరేకిస్తూ మమత తన కేసు తానే సుప్రీం కోర్టులో వాదించి సంచలనం సృష్టించారు. ఆమె ఎన్నికల వ్యూహకర్త 'పికె టీం' పై ఇడి దాడులు, కేంద్ర బలగాల మోహరింపుతో సహా కేంద్ర సర్కారు ఈ పోరులో ఎన్నో ఎత్తుగడలు పన్నింది. గత ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), బిజెపిలకు లభించిన ఓట్ల మధ్య వ్యత్యాసం 60 లక్షలు కాగా ఈసారి 'సర్'లో తొలగించిన ఓట్లే 90 లక్షలు! కిందటి ఎన్నికలతో పొలిస్తే టిఎంసి (215) స్థానాలు తగ్గి బిజెపి స్థానాలు (77) పెరిగే అవకాశముంది. కాంగ్రెస్, కమ్యూనిస్టులతో సహా ఇతరులంతా నామమాత్రమైపోయిన ఇక్కడ, ఈ రెండు పార్టీల మధ్యే ముఖాముఖి పోరు ముదిరింది. ఇరు పార్టీల మధ్య ఓటు వాటా వ్యత్యాసం, గత ఎన్నికల్లో నమోదైన 10 నుంచి ఈసారి 5 శాతానికి తగ్గనుంది. మళ్లీ గెలిస్తే మమత నాలుగోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు. 294 స్థానాలున్న బెంగాల్‌లో మ్యాజిక్ నంబర్ 148. టిఎంసి 46.5 శాతం ఓటు వాటాతో 177- 187 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. బిజెపి 41.5% ఓటు వాటాతో 95 -110 స్థానాలు గెలవొచ్చు. కాంగ్రెస్‌కి 2.1 శాతం ఓటు వాటతో 1-3 స్థానాలు, వామపక్షాలు 4.1శాతం ఓట్లతో 0-1, బిజిపిఎం పార్టీ 0.7శాతం ఓట్లతో 1- 2 స్థానాలు గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. సినీతార విజయ్ నెలకొల్పిన తమిళగ వెట్రి కజగం (టివికె) అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నా ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించదు. సీట్ల కన్నా వారు చీల్చే ఓటు ఎవరిది? అన్నదే ప్రధాన ప్రత్యర్థులైన లౌకిక ప్రగతిశీల కూటమి (ఎస్‌పిఎ), జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) గెలుపోటముల్ని నిర్ణయించనుంది. అధికార డిఎంకె-కాంగ్రెస్ (ఎస్‌పిఎ) కూటమి సానుకూల వాతావరణానికి, సిఎం స్టాలిన్‌పై ప్రజాక్షేత్రంలో గట్టి వ్యతిరేకత లేకపోవడం ఓ కారణం. వనరులు, నిర్వహణ, నెట్‌వర్క్, పొత్తుల్లో సయోధ్య పరంగా ఈ కూటమే ప్రత్యర్థి ఎఐడిఎంకె బిజెపి కూటమి (ఎన్‌డిఎ) కన్నా బలంగా కనిపిస్తోంది. నిధుల్లో వివక్ష, గవర్నర్ ద్వారా దొడ్డిదారి రాజకీయాలు, పునర్విభజనతో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే యత్నం... ఇట్లాంటి పలు విషయాల్ని తెరమీదకు తెచ్చి ఎన్నికల పోరుని ఢిల్లీ పెత్తనం వర్సెస్ తమిళ గౌరవంగా స్టాలిన్ మలిచారు. 234 స్థానాలున్న తమిళనాడులో మ్యాజిక్ నంబర్ 118. డిఎంకె నేతృత్వపు కూటమి 38.4 శాతం ఓటు వాటాతో 125 -145 స్థానాలు గెలిచే అవకాశముంది. ఎఐఎడిఎంకె కూటమి 31.5 శాతం ఓటు వాటాతో 65- 80 సీట్లు గెలిచే ఆస్కారముంది. ఓట్లను గణనీయంగా చీల్చే అవకాశమున్న టివికే తనకు తానుగా 21.8 శాతం ఓటు వాటాతో 18 -24 స్థానాలు గెలుచుకోవచ్చు.

## ఫుడ్ డెలివరీ సంస్థలపై హొటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హొటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హొటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హొటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హొటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హొటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హొటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30-35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హొటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హొటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హొటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హొటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హొటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హొటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

### ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హొటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హొటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

### ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హొటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హొటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హొటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

# దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

## రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

## పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

నవంబర్ 10 నుంచి ప్రారంభం




న్యూఢిల్లీ :

ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

## రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు జూన్ 16 వరకు పొడిగింపు: హైకోర్టు

**అన్వేషనేత్రం,హైదరాబాద్,ఏప్రిల్ 30:**

తెలంగాణ హైకోర్టు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూన్ 16 వరకు పొడిగించింది. జి.ఓ. ఎంఎస్ నం. 252 మరియు దాని సవరణ జి.ఓ. 103ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌తో పాటు మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓల చట్టబద్ధతపై వారు ప్రశ్నించారు. అలాగే విచారణ జరుగుతున్నంతవరకు అక్రిడిటేషన్ సదుపాయాలను కొనసాగించాలని కోరారు. పిటిషనర్ల తరపున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా రాష్ట్ర




ప్రభుత్వ తరపున స్పెషల్ అడ్వకేట్ జనరల్ తమ వాదనలు వెల్లడించారు. ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులను ఒక నెలపాటు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. అయితే అది వేసవి సెలవుల కాలంతో సరిపోతుందని గమనించిన కోర్టు, నిరంతరత కోసం గడువును జూన్ 16 వరకు పొడిగించింది.దీనిపై కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు జూన్ 16, 2026 వరకు చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి సమయం ఇచ్చింది.

**జర్నలిస్టులకు తాత్కాలిక ఊరట**

ఈ నిర్ణయంతో తెలంగాణలోని అక్రిడిటెడ్ జర్నలిస్టులు ఎటువంటి అంతరాయం లేకుండా అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం కలుగుతుంది. అక్రిడిటేషన్‌కు సంబంధించిన అన్ని ప్రయోజనాలు కూడా కొనసాగుతాయి. తద్వారా వారి విధుల్లో అంతరాయం ఉండదు. ఇక తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తరపున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ద్వారా ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలైంది. అందులో దరఖాస్తుల సంఖ్య, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తులు , వాటి కారణాల వివరాలు సమర్పించాలని కోరారు. దీనిపై తదుపరి విచారణలో కోర్టు పరిశీలించనుంది. ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ ఈ నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అదేవిధంగా తదుపరి విచారణను జూన్ 16, 2026కు వాయిదా వేసింది. అప్పటివరకు జర్నలిస్టులు ఎలాంటి అనిశ్చితి లేకుండా తమ విధులు నిర్వర్తించగలరు.ఈ పరిణామం రాష్ట్రంలోని మీడియా వర్గాలకు ముఖ్యమైనదిగా నిలిచింది. ఇది వారి పని వాతావరణంలో స్థిరత్వాన్ని కల్పించడంతో పాటు అక్రిడిటేషన్ విధానాలపై ఉన్న సమస్యలను కూడా వెలుగులోకి తెచ్చింది.



తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్ లో కొత్తగూడెం గ్రామానికి చెందిన కాసర్ల నాగయ్య -రజిత కూతురు,కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమనికి హాజరై వారిని ఆశీర్వదించిన

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ దేవాలయం పనుల పురోగతి పరిశీలన కార్యక్రమంలో సూర్యా పేట జిల్లా ఐజజ అధ్యక్షులు శ్రీ గుడిపాటి నరసయ్య గారలతో కలిసి పాల్గొని 100,000 (లక్ష) రూపాయలు గుండి నిర్మాణానికి అందజేసిన
తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణ శివారులో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్" కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభం.

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్







**నల్గొండ టౌన్,అన్వేషనేత్రం,ఏప్రిల్ 30:**

ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధ్యక్షతన దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలం కొల్ ముంతల్ పహాడ్ గ్రామం వద్ద రూ.250 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య అభివృద్ధి ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు. "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" కార్యక్రమం గొప్పదని, ఈ పాఠశాలల ద్వారా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు త్వరలో పూర్తవుతాయని, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో పచ్చని పంటలు పండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన పథకాలను కొనసాగిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. దేవరకొండపై తనకు ఎప్పటికీ ప్రత్యేక అభిమానం ఉందని, ఈ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌXX శ్రీ మందుల సామేలు

గారి తేది: 01.05.2026 శుక్ర వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.
1. ఉదయం 10.30 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, సూర్యాపేట యందు కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే వేడుకను పురస్కరించుకొని జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు.
2. మధ్యాహ్నం 12.30 గంటలకు అడ్డ గూడూరు మండలం చిర్రగూడూరు గ్రామం లోనీ శ్రీమతి చిత్తలూరి ఉపేంద్ర - శంభులింగం గార్ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాలలో పాల్గొంటారు.
ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు లిమండల అధ్యక్షులులిమండల కాంగ్రెస్ పార్టీని కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ్రూజూ చైర్మన్లు డైరెక్టర్లు, సేవాదళ్,×చీుఖజ,చీుఖ×సోషల్ మీడియా ,గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది...










నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం
నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపు తోంది మన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డీ గారి నాయకత్వం లో అన్ని వర్గాల నిరుపేదలకు అండగా ఉండాలని క్యాబినేట్ మంత్రురులు సమిష్టిగా పని చేయాలని చెప్పారు వారి చూసేన మేరకు మన నెకేరేకల్ నియోజకవర్గం లో ఇండ్లు లేని నిరుపేదలుఎవరు ఉన్ననా దృష్టికీ తీసుక వస్తే వెంటనే పరిష్కారం చేస్తా ఇది నిరంతర పక్రియ దీనికి లాస్ట్ తేది అని ఏమీ లేదు
అని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అన్నారు. నార్కెట్‌పల్లి మండలం ఏనుగులదొరి గ్రామానికి చెందిన కిసాటి కృష్ణవేణి - చంద్రశేఖర్ రెడ్డి గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషిచేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతోషం వ్యక్తం చేసినారు.




ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన మరియు మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాభినందనలు?? ముందు ముందు మీరు ఎంచుకునే అసలైన విద్యా సామ్రాజ్యం బాటలో ఇదే పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించి కన్న తల్లిదండ్రులకు, సొంత ఊరికి, సమాజానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశిస్తూ.. మరోసారి హృదయపూర్వక శుభాభినందనలు??
సదా మీ సేవలో..
రొడ్డ సంధ్య నాగరాజు, కాంటెస్టెడ్ సర్పంచ్, వెల్దేవి గ్రామపంచాయతీ, మం?? అడ్డగూడూర్ జి?? యాదాద్రి భువనగిరి.



నూతన వధూవరులు వైజయంతి - అశ్వత్ లను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు....వీ¤ూ ఉద్యమంలో సినియర్ గా నల్లగొండ జిల్లాలో పని చేస్తున్న మీ¤ూ నేత ఎర్రసాని గోపాల్ గారు కుమార్తె వైజయంతి వివాహం అశ్వత్ తో చౌటుప్పల్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా వీ¤ూ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీ¤ూ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బోడ సునీల్ మాదిగ
వీ¤ూ రాష్ట్ర ఉపాధ్యక్షులు



# వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోండి





**మేడ్చల్,ఉప్పల్ అన్వేషనేత్రం ఏప్రిల్ 30:**

తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకత్వంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పిల్లలు యువతలో క్రీడాస్ఫూర్తి శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపులు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా కార్పొరేషన్ పరిధిలోని పలు సర్కిళ్లలో ఈ ప్రత్యేక కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేయబడగా విద్యార్థులు, యువత స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నిపుణులైన కోచ్‌లు వివిధ క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నారు. హుడా పార్కు, ఏ ఎస్ రావు నగర్ లో కరాటే రోలర్ స్కేటింగ్, మల్లాపూర్ సీడీఎస్ బిల్డింగ్ లో కరాటే కోచింగ్, మల్లాపూర్ పీజీలో కరాటే కోచింగ్, ఎదులాబాద్ ఉర్వాయిగడ్డ వాలీబాల్ గ్రౌండ్‌లో సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్, బోయిన్‌పల్లి నెహ్రూ నగర్ ప్లే గ్రౌండ్ కిక్ బాక్సింగ్, నాగారం తెలంగాణ క్రీడాప్రాంగణంలో క్రికెట్ కోచింగ్, ఆర్కె పురం టీచర్ కాలనీ ప్లే గ్రౌండ్, గోల్నాక, మౌలాలి ఎఎస్జీ గ్రౌండ్, మల్కాజ్‌గిరి యునైటెడ్ క్లబ్ గ్రౌండ్, ఆదయ్య నగర్, టీచర్స్ కాలనీ ప్లేగ్రౌండ్ ప్రాంతాల్లో సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ నిర్వహించబడుతున్నాయి. ఈ క్యాంపుల ద్వారా చిన్నారుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. అలాగే వేసవి సెలవులను సృజనాత్మకంగా, ప్రయోజనకరంగా వినియోగించుకునే మంచి అవకాశమని పేర్కొన్నారు.

# ఇంద్రపాలనగరంలో ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆవేదన -- తక్షణ చర్యల కోసం చిరుమర్తి లింగయ్య హెచ్చరిక



**నల్లగొండ,అన్వేషనేత్రం ప్రతినిధి,ఏప్రిల్ 30:**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రోజులు తరబడి నిల్వ ఉంచిన ధాన్యపు కుప్పలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. రైతులు తమ పంటను పండించడం కంటే, దాన్ని మార్కెట్‌లో అమ్మడం పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే కానీ, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేయడం సరైంది కాదని అన్నారు. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాతావరణ మార్పులతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని తెలిపారు. అలాగే, స్థానిక నాయకులు మిల్లర్లతో చేతులు కలిపి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమస్యపై వెంటనే స్పందిస్తూ, ధాన్యం కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగితే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

# పది ఫలితాలలో మాస్టర్ హై స్కూల్ విద్యార్థుల విజయకేతనం .

**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, ఏప్రిల్ 30 :**

బుధవారం వెలువడిన తెలంగాణ పదవ తరగతి ఫలితాలలో నల్గొండ పట్టణంలోని ది మాస్టర్స్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారు. 600 మార్కులకు ఏ రోహిణి 566 హీన 552 సిహెచ్ కృపా 551 సాధించగా 53శాతం పైగా 500 మార్కులతో ఆపై విద్యార్థులు ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా 100శాతం రిజల్ట్ రావడంతో పాఠశాల ప్రెసిడెంట్ పిన్నపురెడ్డి జానారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ విద్యార్థులకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. మాస్టర్స్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం 100 రిజల్ట్ తో స్కూల్ విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బానా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.




# పది పలితాల్లో నల్లగొండకు గొప్ప 'ప్రేరణ'



**నల్లగొండ,ఏప్రిల్ 30 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ప్రేరణ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వెల్లడించిన వివరాల ప్రకారం,వర్షిత 572 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే ప్రశాంత్ రెడ్డి, కార్తీక్ కుమార్ ఇద్దరూ 568 మార్కులు సాధించగా, మణిదీప్ 567 మార్కులు, రఘువర్ధన్ రెడ్డి 566 మార్కులు సాధించారు. వైష్ణవి 562 మార్కులు పొందగా, యశ్వంత్ రెడ్డి మరియు గర్షిత్ ఇద్దరూ 552 మార్కులు సాధించారు. నికిత 551 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను అభినందించారు.

# నల్లగొండలో ఏకలవ్య విద్యార్థుల అద్భుత విజయం--టాప్‌లో నిలిచిన పాఠశాల







**నల్లగొండ,ఏప్రిల్ 30, ( అన్వేషనేత్రం ప్రతినిధి):**




పదవ తరగతి ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్‌లో ఉన్న ఏకలవ్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ మారం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వాణి వెల్లడించారు.

పాఠశాలకు చెందిన విద్యార్థులు రోహిత్, మృతిక తలో 587 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అభివర్ధన్ రెడ్డి 586, వేదశ్రీ 585, ఆదిత్య 584 మార్కులు సాధించగా, వికాస్, సాత్విక తలో 581, స్ఫూర్తి 580 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ ఫలితాలతో పట్టణ స్థాయిలో పాఠశాల అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఇంకా, 550 పైగా మార్కులు 57 మంది విద్యార్థులు, 500 పైగా మార్కులు 121 మంది విద్యార్థులు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# నారాయణ ప్రభంజనం.







**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం ప్రతినిధి,ఏప్రిల్ 30:**

ప్రభుత్వం విడుదల అయిన పదవ తరగతి ఫలితాలలో హైదరాబాద్ రోడ్డు లోని నారాయణ పాఠశాల రికార్డు సృష్టించినది.593 మార్కులతో రాష్ట్ర 5 వ మార్క్ తో పాటు జిల్లా మొదటి మార్క్ తో మా విద్యార్థి శివ కృష్ణ అద్వైత్ , 590 మార్కులతో శివ సాయి ప్రభంజనం సృష్టించారు.వీరితో పాటు 100 శాతం ఫలితాలతో 580 కి పైగా 27 మంది , 550 మార్కులకు పైగా 115 మంది మార్కులు సాధించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి తమ రికార్డులను తామే తిరగరాస్తున్నాం అని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ దివ్య రెడ్డి , సైదులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పులగంబండ తండా ఉపాధి హామీ కూలీలకు టెంట్లు కూల్ వాటర్ క్యాన్లు ఏర్పాటు గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ ఆధ్వర్యంలో

**నేరేడుచర్ల:- ఏప్రిల్ 30 అన్వేషనేత్రం**

గురువారం పుల్లంబండ తండ గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ బానోతు మంగమ్మ టెంట్లు మరియు కూల్ వాటర్ క్యాన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి , ఎంపీ ఓ నాగరాజు, ఏపీవో శేఖర్ పంచాయతీ కార్యదర్శి అరుణ శ్రీ పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**నేరేడుచర్ల:-ఏప్రిల్ 30 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల పట్టణంలో సేవా కార్యక్రమాలకు కొత్త ఊపిరి పోసేలా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన, లయన్ దొండపాటి అప్పిరెడ్డి ఆర్థిక సహకారంతో, యశోద హాస్పిటల్ మలక్‌పేట్ వైద్య బృందం సౌజన్యంతో విజయవంతంగా జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, ఎముకల వ్యాధులు, డయాబెటిస్ మరియు స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా సుమారు 300 మందికి ఈసీజీ, 2డి ఈకో, కొలెస్ట్రాల్, క్యాల్షియం తదితర పరీక్షలు --- సుమారు రూ.4000 విలువైన వైద్య పరీక్షలు --- పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య మరియు సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, అలాగే లయన్స్ క్లబ్ సభ్యులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, రూప బాలు, బాల వెంకటేశ్వర్లు, షావయ్య, గంధం, గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు




**నేరేడుచర్ల :-ఏప్రిల్ 30 అన్వేష్ నేత్రం**

పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సమ్మర్ క్యాంప్ ప్రారంభమగుచున్నది ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు క్రీడలు స్పోర్ట్స్ చిత్రలేఖనం డాన్స్ యోగా మెడిటేషన్ సాంస్కృతిక అంశాలందు విద్యార్థుల ఆసక్తిని బట్టి తగిన శిక్షణ అందించబడును విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి తల్లిదండ్రులు తమ పిల్లలను ఇట్టి క్యాంపుకు పంపించి సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పీడీ ఎం యాదగిరి కోరారు.

# 'పది'లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం.

**నల్గొండ టౌన్,ఏప్రిల్ 30, (అన్వేషనేత్రం)**




పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన నల్లగొండ చైతన్యపురి కాలనీలోని ఐఎంఎస్ సంస్కృతి హైస్కూల్ విద్యార్థులను బుధవారం పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్అలక జానకి రామిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన జి.కీర్తి ప్రసన్న 568 మార్కులు,పి మనిషా 562 మార్కులు,యు.అమూల్య 558 మార్కులు,వి.శరత్ కుమార్ 554, ఎన్. వినతి 539,అక్షయ 538, లక్ష్మణ శ్రీ 538, మహేందర్ రెడ్డి 532, ఎస్.శరత్ 521,శక్తి 519, అభినయ్ 517, రఘురాం 515, నిఖిల్ రెడ్డి 512, గణేష్ 504, మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్లు అలక జానకీ రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జానకి రెడ్డి అభినందించారు.



# శ్రామిక ఉద్యమాలకు స్ఫూర్తి దాయకం దీపం -- మేడే.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త -- పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్లు విడుదల చేసిన ప్రజా ప్రభుత్వం: చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి




రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపు కోసం రూ. 1000 కోట్ల భారీ నిధులను విడుదల చేస్తూ ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం వెల్లడించిన కీలక వివరాలు:హామీ నిలబెట్టుకున్న ప్రభుత్వం: గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తీరుస్తామని అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి, యుద్ధ ప్రాతిపదికన ఈ నిధులను కేటాయించడం జరిగింది.నెలవారీ కేటాయింపుల పెంపు: ఉద్యోగుల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి వరకు నెలకు ఇస్తున్న రూ. 700 కోట్ల కేటాయింపులను ఇకపై రూ. 1000 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఏప్రిల్ నెల నిధుల విడుదల: ఏప్రిల్ నెలకు సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. దీనివల్ల వేలమంది ఉద్యోగులకు ఆర్థికంగా వెసులుబాటు కలుగనుంది.ఇబ్బందుల తొలగింపు: ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించడమే కాకుండా, వారి హక్కులను గౌరవించే దిశగా ఈ నిర్ణయం ఒక గొప్ప ముందడుగు.ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్ర పోషించే ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ఉంటుందని, రాబోయే రోజుల్లో మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు – మహిళా విభాగం

## మే డే పై ప్రత్యేక కథనం..







శ్రమకు గౌరవం, కార్మిక హక్కులకు న్యాయం, సమానత్వానికి సంకేతంగా నిలిచిన మహత్తర దినోత్సవం మేడే. ప్రతి సంవత్సరం మే 1న జరుపుకునే ఈ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, శ్రామిక దోపిడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించిన పోరాటాల జ్ఞాపకంగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ఐక్యతను, వారి హక్కుల సాధనను ప్రతిబింబించే ఈ రోజు, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తు చేస్తుంది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం నేపథ్యంలో కార్మికులు రోజుకు 12 నుంచి 16 గంటల పాటు పనిచేయాల్సి వచ్చేది. తక్కువ వేతనం, భద్రతా లోపాలు, అనారోగ్యకర వాతావరణం వారి జీవితాలను దెబ్బతీశాయి. ఈ పరిస్థితులను వ్యతిరేకిస్తూ 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు “8 గంటల పని -- 8 గంటల విశ్రాంతి -- 8 గంటల వ్యక్తిగత జీవితం” అనే నినాదంతో ఉద్యమం చేపట్టారు. ఈ పోరాటం హేయ్‌మార్కెట్ సంఘటనగా చరిత్రలో నిలిచింది. ఆసంఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోయినా, వారి త్యాగం ప్రపంచ కార్మిక ఉద్యమాలకుబలాన్నిచ్చింది. మేడే హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలిచింది. కనీస వేతనం, 8 గంటల పని విధానం, వారాంతపు సెలవులు, కార్మిక సంక్షేమం వంటి హక్కులు దీర్ఘకాల పోరాటాల ఫలితంగ సాధ్యమయ్యాయి. భారతదేశంలో 1923లో చెన్నైలో తొలిసారి మేడే జరుపుకోవడం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇది కార్మికుల ఐక్యతకు ప్రతీకగా కొనసాగుతోంది. అయినప్పటికీ అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఇంకా కనీస హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు. ప్రస్తుత కాలంలో ప్రపంచీకరణ, సాంకేతిక మార్పులు కార్మిక రంగాన్ని ప్రభావితం చేస్తున్నాయి. కాంట్రాక్ట్ ఉద్యోగాలు, తాత్కాలికనియామకాలు, ఉద్యోగ భద్రత లోపం, వేతన అసమానతలు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత పరిస్థితులు మరింత క్లిష్టమయ్యాయి. వలస కార్మికుల ఇబ్బందులు ఈ సమస్యలను మరింత స్పష్టంగా చూపించాయి. కార్మిక సంఘాలు ఈ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ర్యాలీలు, సభల ద్వారా కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,చట్టపరమైన మార్పులకుదారితీస్తున్నాయి. వ్యవసాయం నుంచి పరిశ్రమలు, సేవా రంగం వరకు ప్రతి రంగంలో కార్మికులకృషఅమూల్యం. వారి శ్రమ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు.శ్రామిక దోపిడికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం, నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుసాధనకు ప్రతీకగా నిలిచింది. “ఐక్యతే శక్తి” అనే సందేశాన్ని అందిస్తూ మేడే స్ఫూర్తి సమానత్వం, న్యాయం, గౌరవంతో కూడినసమానిర్మాణానికమార్గదర్శిగాకొనసాగుతోంది.

## నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా ఘన సన్మానం--రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ (2026--2029)



**నల్గొండ టౌన్, అన్వేషనేత్రం,ఏప్రిల్ 30:**

రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ యొక్క 2026 నుండి 2029 వరకు కమిటీకి ఎన్నికలు ఏకగ్రీవంగా విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఘన,సమగ్ర ఎన్నికల ఫలితంగా నూతనంగా కోశాధికారి గా పాదూరి ఇంద్రసేనారెడ్డి గారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో నల్గొండ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య-శ్రీనివాస్ రెడ్డి గారు సంయుక్తంగా నూతనంగా ఎన్నికైన కోశాధికారిని శాలువాతో సన్మానం చేసి ఘనంగా అభినందించి మాట్లాడుతూ ఈ రోజు మన రాజ బహుదూర్ వెంకట రామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీకి ఎంతో ముఖ్యమైన రోజు. 2026--2029 కాలానికి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మన ఐక్యతకు, పరస్పర విశ్వాసానికి నిదర్శనం. ముఖ్యంగా కోశాధికారిగా పాదూరి ఇంద్రసేనారెడ్డి గారు ఎన్నిక కావడం చాలా ఆనందదాయకం. ఎన్నిక అనేది కేవలం పదవుల కోసం జరిగేది కాదు. ఇది బాధ్యతల స్వీకారం.మన నిరుపేద రెడ్డీ కులస్తుల సమాజ అభివృద్ధి కోసం,విద్యా ప్రమాణాల పెంపు కోసం కలిసి పని చేయాల్సిన సమయం.ఆసన్నమైనది ప్రజలు మన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కోవడంతో పాటు నిరుపేద రెడ్డీ విద్యార్తుతుల చదువుతోవారి కుటుంబాల అభివృద్ధికి ప్రతి కమిటీ సభ్యుడు అందరికి అందుబాటులో ఉంటూ వారికీ ఎలాంటి సమస్యలున్న కమిటీ వారు తీర్చాలి అదే మన కర్తవ్యమంటూ ఉద్బోధించారు.

## బీరప్ప కామరతి దేవాలయం మొదటి వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్,ఉప్పల్ అన్వేషనేత్రం ఏప్రిల్ 30:**

చెంగిచెర్లలో బీరప్ప – కామరతి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మన సంస్కృతిని సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడం కోసం గొప్ప ప్రయత్నం చేసిన చెంగిచెర్ల కురుమ సంఘంకు అభినందనలు.బీరప్ప స్వామి, అక్క మహాకాళి అమ్మవారిని క్రమం





తప్పకుండా కొలవడం కురుమ జాతి గౌరవప్రదమైన సాంప్రదాయంగా భావిస్తున్నారు ప్రభుత్వాలు కమ్యూనిటీ హాల్, ఆలయాలు, పార్కులకు జాగా అడిగితే ఇవ్వాలి ఈ కాంక్రీట్ జంగల్ లో ప్రజలకు సెదదిరే గొప్ప సెంటర్లు పార్కులు. ఆధ్యాత్మిక కేంద్రాలు ఆలయాలు ఈ సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయి కాబట్టే ఇలా అయినా గొప్పగా జీవించే భాగ్యం



కలుగుతుంది. ఈ గుడి ఏర్పాటు కోసం సహకరించిన దాతలు, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానుమీరు నన్ను గొప్పగా గెలిపించారు.. మీకు ఏ అవసరం వచ్చినా మీకోసం పనిచేస్తూ.. మీకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను అని ఈటల రాజేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, గుడి చైర్మన్ గొరిగి నరసింహ కురుమ, జనరల్ సెక్రెటరీ తుర్పాతా ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ గండిపల్లి రాజు, వేణుగోపాల్, శ్రీనివాస్, రాజపేట ప్రవీణ్, వెంకట్ రెడ్డి, శ్యామ్, జంగయ్య, చారి, కురుమ సంఘం వ్యవస్థాపకులు, కురుమ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సిరా వెంకటేశ్వర్లు, అమాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల అల్లాదుర్గ్ ఐనోల్ పదిలో వందశాతం ఉత్తీర్ణత అభినందనలు తెలిపిన ఆర్సిఓ రాజేశం ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి

**పఠాన్ చెరు,సంగారెడ్డి, అన్వేషనేత్రం ఏప్రిల్ 30:**

పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, విద్యార్థులు మరోసారి పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని అల్లాదుర్గ్, ఐనోల్ గురుకుల ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి తెలిపారు. 2025-2026 వార్షిక ఫలితాలలో అల్లాదుర్గ్, ఐనోల్, పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాదించారు.అల్లాదుర్గ్ పాఠశాల నుండి మొదటి ర్యాంకు విద్యార్థి డి.చరణ్ 567, ఐనోల్ పాఠశాల నుండి విద్యార్థి ఎమ్. మనికృష్ణ, 567, రెండవ ర్యాంకు వై. జయ వరుణ్ రెడ్డి, 555 మూడవ ర్యాంకు విద్యార్థి ఆర్. మనోజ్ 551 విద్యార్థులు భాను ప్రసాద్, 548 వై. జయ కిరణ్ రెడ్డి, 548 మార్కులు సాదించారు అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొళ్ళ స్రవంతి మాట్లాడుతూ.. పలువురు అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటారని ఏడాదంతా శ్రమించి ప్రణాళికతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరారని అన్నారు. విద్యార్థుల వారి తల్లిదండ్రులు,అధ్యాపక బృందం, పాఠశాలలో ప్రతి సిబ్బంది. అందరి కృషి ఫలితంగానే తమ పాఠశాల విద్యార్థులు వందకు వందశాతం సాధించారన్నారు. ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతె గురుకుల లు స్థాపించారో ఆ లక్ష్యాన్ని విద్యార్థులు చేదించడం తమకు ఆనందంగా ఉందని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందన్ని , విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


డి. చరణ్


ఎమ్. మని కృష్ణ


ప్రిన్సిపాల్ స్రవంతి

## ఉప్పల్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) కమిటీకి సన్మానం

**మేడ్చల్,ఉప్పల్ అన్వేషనేత్రం ఏప్రిల్ 30:**

ఉప్పల్ లో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి & ఈ ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ను ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ( ఆనంద్ అనుదీప్ ) కల్చరల్ సెక్రటరీ షేక్ యాకూబ్ పాషాను ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ వారి అధ్యాపక బృందము కళాశాలలో ఘనంగా సన్మానించారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## శాంట్నర్ స్థానంలో కేశవ్ మహరాజ్

ఐపీఎల్ 2026లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న ముంబయి ఇండియన్స్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఆ జట్టు ప్రధాన స్పిన్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ భుజం గాయం కారణంగా ఈ సీజన్ నుండి వైదొలిగారు. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో ఆయనకు ఈ గాయమైంది. శాంట్నర్ స్థానంలో దక్షిణాఫ్రికా వెటరన్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌ను ముంబయి జట్టులోకి తీసుకుంది.





## ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి మిచెల్ స్టార్క్

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమై సగం మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు ఊరటనిచ్చే వార్త అందింది. ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఎట్టకేలకు తన ఫ్రాంచైజీతో చేరాడు. క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి నిరభ్యంతర పత్రం లభించడంతో స్టార్క్ ఢిల్లీ జట్టులో చేరినట్లు యాజమాన్యం ధృవీకరించింది. మెగా వేలంలో రూ. 11.75 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ స్టార్ బౌలర్ అందుబాటులోకి రావడం ఢిల్లీ బౌలింగ్ విభాగానికి కొండంత అండగా మారనుంది. మిచెల్ స్టార్క్ ఈ ఏడాది జనవరి చివరి వారం నుండి ఎటువంటి పోటీ క్రికెట్ ఆడలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో ఆయన గాయపడ్డారు. బౌండరీ వద్ద క్యాచ్ పట్టే ప్రయత్నంలో స్టార్క్ ఎడమ భుజం మరియు మోచేతికి తీవ్రమైన గాయమైంది. ఈ గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించడం ఆలస్యం కావడంతో, ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు ఆయన దూరం కావాల్సి వచ్చింది. ఇప్పటివరకు ఢిల్లీ ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో స్టార్క్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది.

## కోహ్లీ మోస్ట్ ఎమోషనల్ మూమెంట్..



డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ దుమ్ములేపుతోంది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన ఆర్సీబీ.. 10 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడుతోంది. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన తరువాత విరాట్ కోహ్లీ తొలిసారి తన సొంత మైదానం ఢిల్లీలో ఆడనున్నాడు. తన కెరీర్‌లో తొలిసారిగా ఐపీఎల్ ట్రోఫీని అందుకున్నప్పుడు కోహ్లీ ఎలా ఉన్నాడో ఆర్సీబీ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా వెల్లడించాడు. జియోస్టార్ 'ది కృనాల్ పాండ్యా ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడుతూ.. ట్రోఫీకి అత్యంత అర్హుడు విరాట్ కోహ్లీ, ఆర్సీబీ అభిమానులు అని అన్నాడు. మొదటి సీజన్ నుంచి విరాట్ కోహ్లీ ఆర్సీబీ టీమ్‌లో అంతర్భాగం అయయాడని.. ట్రోఫీ గెలిచినప్పుడు భావోద్వేగానికి గురికావడం చూడటం చాలా ప్రత్యేకమైనదని అన్నాడు. విరాట్ కోహ్లీ ఏడవడం చూడటం.. మీరు అభిమాని అయినా లేదా జట్టులో భాగమైనా.. ప్రతిఒక్కరికీ ఒక భావోద్వేగ క్షణం. చెన్నైతో ఆడి బస్సులో బయటకు వెళ్తున్నప్పుడు ఆర్సీబీ ప్రజలకు ఎంతో ప్రేమ ఉందో చూశా.. ఆ రోజు నేను అభిమానుల కోసం మనం తప్పకుండా కప్ గెలవాలని చెప్పాను. నేను ఆ మాట అన్నందుకు.. ఫైనల్‌లో గెలిచి మేము కల నెరవేర్చగలిగినందుకు సంతోషంగా ఉంది. ఈ ట్రోఫీకి అందరికంటే ఎక్కువగా అభిమానులే అర్హులు.. అలాగే విరాట్ కూడా.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## లుక్ టెస్ట్ పూర్తయ్యింది

### చిరు -బాబీ కాంబినేషన్‌లో మూవీ

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి – బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.





## మా ఇంటి బంగారం ప్రమోషన్స్

### ఇంకా మొదలు పెట్టని నటి సమంత

ఈ మధ్య కాలంలో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టంగా మారింది. ఒకప్పుడు స్టార్ హీరో, స్టార్ హీరోయిన్ సినిమా వస్తోంది అంటే చాలు.. అది ఎలా ఉన్నా కూడా ఫ్యాన్స్ హిట్ చేసేవారు. కానీ, ఇప్పటి జనరేషన్ అలా కాదు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే కంటెంట్ ఉంటేనే హిట్ చేస్తున్నారు. కంటెంట్ తో పాటు ప్రమోషన్స్ ని కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే ఈ మధ్య స్టార్ హీరోలు సైతం సరికొత్తగా ప్రచారాలు చేస్తూ తమ సినిమాను ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. అయితే తాజాగా స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్ళలేకపోయారు అని టాక్ నడుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా.. ఇంకోపక్క హీరోయిన్ గా చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం.

## వరుస సినిమాలతో బాలయ్య బిజీ

నందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434